# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 24 | జూన్ | 2025 పేజీలు 7


## మహిళా దారుణ హత్య




3

# కామారెడ్డిలో పాస్ పోర్ట్ సేవలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 23.కామారెడ్డి పట్టణంలోని ప్రాంతీయ పోస్ట్ ఆఫీసు ఆవరణలో ప్రత్యేక వాహనంలో పాస్ పోర్టు సేవలను వినియోగదారులకు అందిస్తున్నారు. ఈ పాసు పోర్టు సేవలు ప్రతి సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందుతాయని ఇక్కడ నూతన పాస్ పోర్టులు, రెన్యువల్ సంబంధించిన పాస్పోర్టులు, ఇతర పాస్ పోర్ట్ సేవలు కూడా అందిస్తున్నామని నిజామాబాద్ ప్రాంతీయ పాస్పోర్టు అధికారి తెలిపారు. నిజామాబాద్ పట్టణంలోనే పాస్పోర్ట్ కార్యాలయము ఉన్నందున అక్కడి వరకు వినియోగదారులు వెళ్ళనవసరం లేకుండా ప్రస్తుతం కామారెడ్డి పట్టణంలోనే కామారెడ్డి ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు.



## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

3



# అధికారులు జవాబుదారీగా పని చేయాలి

-ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ చూపాలి

-151 దరఖాస్తుల స్వీకరణ

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

5





## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

2

# నాటి పరిస్థితి- నేటి పరిస్థితి, పైన జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

**సిపిఎం పిలుపు**

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జూన్ 23: సిపిఎం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో 1970 జూన్ 25న అప్పటి ప్రధానమంత్రి గాంధీ గారు ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్య హక్కులను ఎం చేసి తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని ప్రయత్నించారని నాటి ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య గంగా రించబడ్డాయో నేటి భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి అప్రకటితంగా ఎమర్జెన్సీ విధానాలను కొన సాగిస్తూ హిందుత్వ వాదాన్ని వ్యతిరేకించే వారిని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని విమర్శించిన వారిని జాతి ద్రోహులుగా సంఘవిద్రోశక్తులుగా చిత్రీకరిస్తూ స్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతుల్లో హిందుత్వ విధానాలను ఆమోదించిన వారే రాజ్యాంగాన్ని ఆమోదించినట్లుగా చూస్తున్నారని ఇది లౌకికవాదానికి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టి లాంటిదని ఈ విధానాలను ప్రజాస్వామిక వాదులు ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందని అందుకొరకు ఎమర్జెన్సీ నాటి పరిస్థితులను వివరిస్తూ ఈనెల 25న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ఈ సదస్సుకు పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధం మాదాన్ని ప్రేరేపిస్తూ అనేక దేశాల్లో యుద్ధ సామాగ్రిని అమ్ముకొని తమ ఆర్థిక పరిపుష్టి కోసం ప్రయత్నం చేస్తున్న అమెరికా ప్రత్యక్షంగా ఇరాన్ పైన దాడి చేయడం మూలంగా దాని యొక్క యుద్ధోన్మాదం పరిస్థితి అర్థం అవుతుందని




అమెరికా యుద్ధోన్మాద వైఖరిని ఖండిస్తూ రేపు పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జిల్లా కేంద్రంలో ఉంటుందని ఒకవైపు ప్రజాస్వామికవాదులు ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరుకుంటూ ఉంటే దానికి భిన్నంగా అమెరికా ఆయా దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవటమే కాక ప్రత్యక్షంగా యుద్ధం ద్వారా ఇరాన్ లో ఉన్న సహజ వనరులపై తమ గుత్తాధిపత్యాన్ని సాధించుకోవడం కోసం అనువాద స్థావరాలపై దాడులు చేయటం సరైనది కాదని ఆయన అన్నారు. అమెరికా దురాహంకార దాడులను ఖండించాలని తెలియజేస్తూ జరిపే ఈ నిరసన కార్యక్రమానికి ప్రజలు ప్రజాసామికవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, కమిటీ సభ్యులు సుజాత, విగ్నేష్ మరియు కార్యకర్తలు రాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

కమ్మర్ పల్లి జూన్ 23, ప్రజా జ్యోతి. మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల కమ్మర్పల్లి యందు సోమవారం పిల్లలకు వచ్చిన ఉచిత ఏకరూప దుస్తులను గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ భోగ రామస్వామి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి రాధా చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోల రాజేశ్వర్, సీనియర్ ఉపాధ్యాయులు పొద్దుటూరు చంద్రశేఖర్, జి శ్యామల, బక్కూరి మధు శేఖర్ సేన మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## 3 లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

ధర్పల్లి, జూన్ 23(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని దుబ్బాక గ్రామానికి చెందిన బొల్లారం నడిపి నర్సయ్య అనారోగ్యానికి గురయ్యారు. నరసయ్య అనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితి తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. నరసయ్య ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మూడు లక్షల రూపాయల ఎల్ఓసిని బాధితునీ భార్య గంగవ్వకు అందజేశారు. బాధితునికి సహాయం చేసినందుకు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గాదరి పోతన్న, చెలిమేల శ్రీనివాస్, పిప్పర ప్రతాప్ గౌడ్, పోతరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## మత్తు పదార్థాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ

ధర్పల్లి,జూన్23(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులు,యువతతో కలసి సిఐ. బి.బిక్షపతి ఉదయం 6 గంటలకు మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కేంద్రంలోని గాంధీ చౌక్ నుండి మోడల్ స్కూల్, ఎన్టీఆర్ కాలనీ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ బిక్షపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఉదయం పూట వాకింగ్ చేయడం, యోగా,వ్యాయామం ఆచరిస్తే ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి ఎస్సై రామకృష్ణ, సిరికొండ ఎస్సై రామ్, అన్ని పార్టీల నాయకులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీ జిల్లా నాయకులకు సన్మానం



నిజామాబాద్, జూన్ 23 (ప్రతినిధి):భీమ్ ఆర్మీ నూతన జిల్లా కార్యవర్గానికి మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (MPJ), నిజామాబాద్ శాఖ తరపున సోమవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అజయ్, కార్యదర్శి రంజిత్, ఉపాధ్యక్షుడు మెరాజ్, నాయకుడు సాయినాథ్‌లను సాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు.MPJ ప్రతినిధులు మాట్లాడుతూ, భీమ్ ఆర్మీ నాయకులు బహుజనుల హక్కుల కోసం, సమాజంలో సమానత్వం కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. న్యాయం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ నూతన నాయకత్వం పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ప్రమాదం అంచున విద్యుత్ స్తంభాలు

నిజామాబాద్ ప్రజా జ్యోతి జూన్ 23 : నిజామాబాదు నగరంలోని వంద ఫీట్ల రోడ్లో గల టీ షాప్ ముందు ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు పడిపోయే విధంగా ఉన్నాయి ఇటీవల కురిసిన గాలుల నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు పడిపోయే విధంగా ఉన్నాయి ఇటీవల విద్యుత్ శాఖ వారు చెట్లను తొలగించారు కానీ స్తంభాలను మరిచారు రోడ్డున పోయేవారు ఎప్పుడు స్తంభాలు పడిపోతాయని భయంతో వణికి పోతున్నారు విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వంగిన స్తంభాలను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు





# మహిళా దారుణ హత్య

బోధన్ క్రైం న్యూస్ జూన్ 23 (ప్రజాజ్యోతి)నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని పెంటకు ర్దు గ్రామంలో గైక్వాడ్ చంద్రకళ(60) అనే మహిళ దారుణ హత్యకు గురయ్యారు.ఈ హత్య సంఘట న సోమవారం ఉదయం గ్రామంలో వెలుగు చూసింది.సమాచారం అందుకున్న బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొా ని విచారణ చేపట్టారు.హత్య ఘటనను పోలీసు లు స్థానికుల నుంచి సమాచారం సేక రిస్తున్నారు. అదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చంద్రక ళను అతి దారుణంగా గోడ్డలితో నరికి హత్య చేసి నట్లు అనుమానిస్తున్నారు.చంద్రక ళకు ఇద్దరు కొడుకులు,కుతురు కాగా వారందరికి పెళ్లిళ్లు జరిపించారు.కాగా వారు మహరాష్ట్రలో నివసి స్తుండగా వృద్ధురాలు చంద్రకళ ఇంట్లో ఒంటరిగానే నివసిస్తున్నట్లు తెలిసింది. డబ్బుల కోసమే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది అని తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కల్తీ కల్లుకు ప్రోత్సహిస్తున్న ఆప్కారి శాఖ

## నష్టపోతున్న నిజమైన కల్లు గీత కార్మికులు..

ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 22కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం మొగులాని పల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు విఠల్ గౌడ్ కు చెందిన కొత్తబాదికి సంబంధించినగౌడ సొసైటీ లో లైసెన్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గతంలో విట్టల్ గౌడ్ కు మొగులాని పల్లి శివారులో ఆయన సొంత పొలంలో హరితహారం లో భాగంగా 500 ఈత చెట్లు ఇచ్చారని అదనంగా 7 00 ఈత చెట్లు ఆయన కొనుక్కున్నారని మొత్తము 1200 ఈత మొక్కలు నాటానని వాటికి సంరక్షిస్తూ 10 సంవత్సరాలుగా పెంచి పెద్ద చేసిన తర్వాత గీతకు వచ్చాయని టి ఎఫ్ టి ద్వారా, పివ్వర్ కల్లు , నీరా కట్టి అమ్ముకుందామంటే నాకు లైసెన్స్ ఇవ్వకుండా కొత్తబాది సొసైటీకి ఇస్తామని బాన్సువాడ ఎక్సైజ్ సీఐ అనడం గమనర్హం , సొసైటీ తరపున 3000 రూపాయలు ఇస్తారు తీసుకోమని చెపుతున్నారని నా పొలములోని ఈత చెట్లు వేరె వాళ్లకు అప్పనంగా కట్టబెట్టడం వెనకాల మతలబు ఏమిటి అని నా లాంటి అసలైన గీత్కర్మికులకు అన్యాయం జరు గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు న్యాయం జరగకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.



# గోల్డ్ మెడల్ ఛాంపియన్ నేహా ను అభినందించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్ ప్రజాజ్యోతి, జూన్ : 23కాజఖస్తాన్ లో జరిగిన వరల్డ్ గ్రాప్పింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్ సాధించిన షేక్ నేహా ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. సోమవారం రోజున గోల్డ్ మెడల్ సాధించిన షేక్ నేహా నిజామాబాద్ రావడంతో నిజామాబాద్ నియోజకవర్గ బూర్గం పి గ్రామం చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , నిజామాబాద్ నియోజక వర్గం మంచిప్ప గ్రామానికి చెందిన షేక్ నేహా వరల్డ్ ఛాంపియన్షిప్ లో గోల్డ్ మరియు సిల్వర్ బహుమతులు రావడం వల్ల నిజాంబాద్ రూరల్ నియోజకవ ర్గానికి గర్వంగా ఉందని అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తున్నారని అన్నారు. తెలంగాణ క్రీడాకారులు ఒలంపిక్స్ లలో ఆడి బహుమతులు పొందాలని అన్నారు. షేక్ నేహా కు ట్రైనింగ్ ఇచ్చిన కోచ్ కి, తల్లిదండ్రులను అభినందించారు. షేక్ నేహా కు శాలువా కప్పి, సన్మానించి పదివేల నగదును రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, నిజాంబాద్ రూరల్ మండలం మాజీ ఎంపీపీ యాదగిరి, యువజన నాయకులు ఉమ్మజీ



నరేష్, మోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం అధ్యక్షుడు తూంపల్లి మహేందర్, చామకూర ఆకాశ రెడ్డి, రాజేష్, కాల్పోల్ వంశీ తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## గుమ్ముల గంగాధర్

బోధన్ జూన్ 23 (ప్రజాజ్యోతి)...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధ ర్ డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ దత్తాద్రి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ మాట్లాడుతూ..వృద్ధాప్య పింఛను 2000 నుంచి 4000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని,వ్యవసా య కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపా యలు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. యాసంగి వరి పంటకు రాష్ట్ర ప్రభుత్వం 500 బోన సు ఇవ్వాలని,సన్న వడ్లు ప్రభుత్వానికి అమ్మి రెండు నెలలు అవుతున్న ఇంతవరకు బోనస్ రైతులకు రాకపోవడం సిగ్గుచేటు అని విమర్శిం చారు.ఇప్ప టికైనా వెంటనే బోనస్ వెయ్యాలని డిమాండ్ చేశారు.అర్హులైన పెదాలను గుర్తించి ఇందిరమ్మ లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని, ప్రభుత్వం ఖాళీ స్థలాలు ఉన్నవారికి అందరికీ ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్ష,తులం బంగారం, ఇవ్వాలని గుమ్ముల గంగాధర్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇస్తామన్నా ప్రతి హామీ ని ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలాభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్,జిల్లా ఉపాధ్యక్షులు పుట్టి నాగన్న,జిల్లా ఉపాధ్య క్షులు పార్వతి రాజేశ్వ ర్,జిల్లా సహా కార్యదర్శి షేక్.నసీర్,ఎడపల్లి మం డల నాయకులు కాశ రవి,శ్రీపతి మల్లేష్,సుదర్శ న్,హనుమాండ్లు,వైద్యనాథ్,సిద్ధ పోశెట్టి,కొండ్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల అమ్మకాలు

## విద్యాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి

బీర్కూర్ (ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ జూన్ 23ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు )ఆధ్వర్యంలో బీర్కూర్ మండల విద్యాధికారి వెంకన్న సార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యు (ఎస్) జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ స్థానిక బీర్కూర్ మండల కేంద్రంలో గల ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. ఒకటవ తరగతి పుస్తకాలకే దాదాపు 3000 నుండి 4000 ల రూపాయలు వసూలు చేస్తున్నారనీ. దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లి తండ్రులు స్కూల్ ఫీజులకే చాలా రకాల ఇబ్బందులు గురవుతున్నారన్నారు. వారికీ, పుస్తకాల కొనుగోలుకు మరోసారి అధిక అప్పులకు గురవుతున్న సందర్భాలు విద్యార్థుల తల్లి తండ్రులకు ఎదు రావుతున్నాయనీ. మండల కేంద్రంలో ఉన్న శ్రీ సాయి పబ్లిక్ స్కూల్, సన్ ఫ్లవర్ స్కూల్, సన్ రైజ్ స్కూల్, డాన్ బస్కో స్కూల్ లపై తక్షణమే చర్యలు తీసుకోవలని. ఇప్పటి వరకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థు లకు అధిక ధరలకు అమ్మిన పాఠ్యపుస్తకాల డబ్బులను తిరిగి విద్యార్థులకు ఇచ్చే విధంగా విద్యాధికారి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పై ఉన్నతధి కారులకు తెలియజేయడం జరుపుతూ, తగిన చర్యలు చెప్పడతామని ఈ అన్నారు . ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు, ఎస్ నాయకులు సాయికుమార్ పాల్గొన్నారు.





# గిరిజన బాలికల గురుకుల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 23.నసారుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులో గల గిరిజన బాలికల గురుకుల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసి మౌలిక వసతుల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు విద్యార్థినిలతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం విద్యాబోధన పలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలం కబ్జా చేసి నిర్మాణం ... చర్యలు తీసుకోవాలి



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 23.ఈరోజు సోమవారం నాడు బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బాన్సువాడ పట్టణంలో అక్రమంగా 10% ల్యాండ్లు కబ్జాలు చేసుకొని భవనాలు నిర్మించుకుంటున్నారని మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల కబ్జాదారులు విచ్చలవిడిగా కబ్జాలు చేస్తున్నారని వారి పైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరుచు వినతిపత్రం ఇవ్వడం జరిగింది లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ జిల్లా కో కన్వీనర్ ప్రకాష్ పటేల్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి బిజెపి బీర్కూరు మండల అధ్యక్షులు సాయికిరణ్ బిజెపి రుతువులు మండల అధ్యక్షులు హరి బిజెపి ప్రధాన కార్యదర్శి చిరంజీవి బిజెపి పట్టణ కార్యదర్శి గజ్జల మహేష్ సాయి బిజెపి నాయకులు చీకట్ల రాజు యోగి విశాల్ తదితరులు పాల్గొన్నారు.



## శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

కామారెడ్డిటౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 23: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ మహనీయుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన.కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పిస్తూ వారిని స్మరించుకుంటూ ఏక్ దేశ్ మ్ దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహి చలేగా. నహీ చలేగా. ఈ నినాదం వినగానే మన కళ్ళముందు కదులుతారనీ, దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహానేత అని. 370 ఆర్టికల్ రద్దు చేయాలని ఉద్యమించిన మహానేత. ఆ ఉద్యమంలో అనుమానాస్పదస్థితిలో కాశ్మీర్ లో అసువులు బాశారనీ అన్నారు. నేటి ప్రధాని నరేంద్ర మోదీ 370 ఆర్టికల్ రద్దు చేసి ఆయన బలిదానానికి అంకితం చేశారని అన్నారు.



## పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

నిజాంసాగర్ జోన్ 23 (ప్రజా జ్యోతి)గత ప్రభుత్వం హయాంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కావడంతో ఇండ్లను నిర్మించుకున్నాం. ఇండ్ల నిర్మాణానికై విడుదలైన బిల్లులను గుత్తేదారు గోల్మాల్ చేసి తమకు బిల్లులు ఇప్పటివరకు సక్రమంగా అందించలేదంటూ మమ్మద్ నగర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులు సోమవారం నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తమకు ప్రభుత్వం విడుదల చేసిన బిల్లులను తమకు చెల్లించకుండా గుత్తేదారు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం కొరకు అప్పు చేసాం.. అప్పు కాస్త పెరిగిపోతున్నాయన్నారు. తమకు బిల్లు ఇప్పించి న్యాయం చేయాలని పోలీసులను కోరారు. విషయం తెలుసుకొని మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి లబ్ధిదారులు పోలీస్ స్టేషన్ కు వెళ్లినా విషయం తెలుసుకొని బాధితులతో కలిసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## సొంత నిధులతో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 23.మాచారెడ్డి మండలంలో రత్నగిరి పల్లి, గన్ పూర్, కాకుల గుట్ట తండా, లచ్చ పేట, గ్రామాలలో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి గ్రామాలలో తన సొంత నిధులతో ఒప్పుకున్నటువంటి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల అధ్యక్షులు బుస సురేష్, జిల్లా సీనియర్ నాయకులు పొన్నాల వెంక రెడ్డి,మండల ఇంచార్జ్ పండ్ల ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్,భరత్ యాదవ్, ఓదెల్, రమేష్, కిషన్ గౌడ్, క్రాంతి, బాలచంద్రం, ప్రభాకర్,కళ్యాణ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## మరుగుదొడ్లకు భూమి పూజ చేసిన పోచారం

బీర్కూర్ ప్రజా జ్యోతి బాన్సువాడ ఆర్ సి జూన్ 23 బీర్కూర్ మండల కేంద్రంలో గల మహాత్మాగాంధీ జ్యోతిబాపూలె బి సి గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం 26 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ ,ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ తహసిల్దార్ లతా, ఆర్ సి ఓ సత్యనాథ్ రెడ్డి ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు దుర్గం శ్యామల , కాంగ్రెస్ నాయకులు బసవరాజు పటే ల్, యమ రాములు , శశికాంత్, మాజీ ఎంపీపీ లు విజయ ప్రకాష్, రఘు ,పంచాయత్ రాజ్ అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## బైక్ చెట్టును ఢీకొని వ్యక్తి మృతి



నిజాంసాగర్ జూన్ 23 (ప్రజాజ్యోతి)చెట్టును ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం లోని సుల్తాన్ నగర్ గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్ నగర్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఘని(30) కిరాణా షాప్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. కిరాణా సామగ్రి , పెట్రోల్ కొరకు నిజాంసాగర్‌కు XLపై వెళ్తుండగా మార్గమధ్యలో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టాడు. ఈ ఘటనలో అతనికి తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.



## ఉచిత ఉపకరణాలు దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

బీర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 23ప్రభుత్వం దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఉచితంగా అందించనుందని అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని దివ్యాంగుల హక్కుల సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి సాయిలు పేర్కొన్నారు మోటార్ వాహనాలు, బ్యాటరీ వీల్ చైర్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్, బ్యాటరీ మినీ ఆటో హైబ్రిడ్ వీల్ చైర్, లాప్టాప్ ట్యాబ్, చరవానులు, ట్రై సైకిల్, సాధారణ వీల్ చైర్ మొదలగునవి ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది నిరుద్యోగులు పదవ తరగతి ఇంటర్ ఆపైన చదువుతున్న అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు TS OBMMS వెబ్సైట్లో ఈనెల 27 తారీకు వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు



## బాన్సువాడ పట్టణంలో గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 23. సోమవారం నాడు స్థానిక ఎంఈఓ మండల విద్యాధికారి నాగేశ్వరరావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బాన్సువాడ పట్టణంలో విచ్చలవిడిగా విద్యాసంస్థలు వెలబడుతున్నాయని వాటికి ఎలాంటి పర్మిషన్లు లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారని అలాంటి స్కూల్లో పైన చర్యలు తీసుకోవాలి ప్రైవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాల పేరిట విచ్చలవి డిగా డబ్బులు తీసుకుంటున్నారని అలాంటి స్కూల్లో పైన చర్యలు తీసుకోవాలని అధిక పీసులు వసూలు చేయడంవల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు చదువును మధ్యలో ఆపేసే పరిస్థితి ఏర్పడుతుంది అలాంటి పాఠశాల పైన శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చ రించడం జరిగింది. ఈ కార్యక్రమంలో..పర్యావరణ కోకన్వీనర్ ప్రకాష్ పటేల్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్ బాన్సువాడ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు పైడిమాల లక్ష్మీనా రాయణ జిల్లా సెక్రెటరీ పయ్యల శంకర్ గౌడ్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి.కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి రుద్రూర్ మండల అధ్యక్షులు హరి బీర్కూర్ మండల అధ్యక్షులు సాయి కిరణ్ బాన్సువాడ పట్టణ మాజీ అధ్యక్షులు ప్రసాద్ బాన్సువాడ జనరల్ సెక్రెటరీ అందే చిరంజీవి బాన్సువాడ పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ గుడుగుట్ల అనిల్ కుమార్ అలాగే బీర్పూర్ జనరల్ సెక్రెటరీ యోగేష్ బాన్సువాడ కార్యకర్తలు చీకట్ల రాజు భాస్కర్ రెడ్డి విశాల్ డీజే సాయి తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుడు అరెస్ట్



నిజాంసాగర్ జూన్ 23 ప్రజా జ్యోతిఇంట్లో ఎవరు లేని సమయంలో చోరీకి పాల్పడిన నిందితుడిని నిజాంసాగర్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై శివ కుమార్ తెలిపిన వివరాలు..
మహమ్మద్ నగర్ మండల కేంద్రానికి చెందిన శేఖర్ కుటుంబంతో కలిసి పని నిమిత్తం రెండు రోజులు హైదరాబాద్ వెళ్లారు. ఇదే అదునుగా భావించిన అత్రం ప్రశాంత్ తాళం వేసిన ఇంటిని గమనించి ఇంట్లో చొరబడి 40 తులాల వెండి, 20,000 నగదును దోచుకెళ్లాడు. ఈ నెల 8న దొంగతనం జరిగిన విషయం స్థానికులు శేఖరు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి 10వ తేదీన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సోమవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో అనుమానస్పదంగా తిరుగుతూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా అనుమానం వచ్చి పోలీసులు ప్రశాంతను అదుపులోకి తీసుకుని విచారించగా.. మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో పోలీసు నిందితుడిని అదుపులోకి తీసుకొని నిందితుడి వద్ద నుండి 40 తులాల వెండి ఆభరణాలను, పదివేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

### అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్



పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 23.సోమవారం భవానిపేట్ గ్రామం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని మాచారెడ్డి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మాట్లాడుతూఈ సందర్భంగా మాచారెడ్డి మరియు పాల్వంచ మండల ప్రజలకు ఏమనగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్య తీసుకోబడును.అదేవిధంగా ఇసుకను తరలించాలంటే తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలి.ఒకవేళ గవర్నమెంట్ పథకానికి ఇసుకను తరలిస్తున్నట్లయితే పర్మిషన్ తో పాటు, ఆ పథకానికి సంబంధించిన సమాచారం తెలియచేసేటట్లు బ్యానర్ ని ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# హాస్టల్ సిబ్బందిని సస్పెండ్ చేయాలి

**-బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయి కృష్ణ**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 23.తాడ్వాయి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహ వార్డెన్ మరియు సిబ్బందిని సస్పెండ్ చేయాలి.ఈ సందర్భంగా బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయి కృష్ణ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల సంక్షేమ వసతి గృహంలో తేదీ :20 /06 /2025 ,శుక్రవారం నాడు విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో హాస్టల్ కు ఆలస్యంగా చేరుకున్న విద్యార్థులు,తల్లిదండ్రులతో సహా విద్యార్థులను మండుటెండలో నిలబెట్టి లోపలికి అనుమతించకుండా దాదాపు ఉదయం నుండి సాయంత్రం వరకు హాస్టల్ సిబ్బంది తాళం వేసి హాస్టల్ గేటుకు, లోపలికి రాకుండా అడ్డుకున్నారు .విద్యార్థులు ఎంత వేడుకున్నా తమ సమస్యలని వివరించినప్పటికి ,సిబ్బంది కనికరం చూడకుండా ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ సుమారు నాలుగు గంటల తరబడి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు గేటు బైటే నిలబెట్టడం జరిగింది. విద్యార్థుల పట్ల మానవత్వం లేకుండా వ్యవహరించిన హాస్టల్ సిబ్బందిపై మరియు హాస్టల్ ప్రిన్సిపల్ సురేఖపై ఈ ఘటనకు కారకులైన సిబ్బందిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ని ప్రజావాణిలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీడీఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చౌకి. ప్రసాద్ పాల్గొన్నారు.

## జిల్లా క్రీడాకారుల శాఖ ఆధ్వర్యంలో 4వ తరగతి విద్యార్థుల ఎంపిక

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాంన్**





క మారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 23.వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, ఎస్ ఏ టి జి,తెలంగాణ వారి ఆదేశాల అనుసారము తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్, ప్రాంతీయ క్రీడ పాటశాల, కరీంనగర్ మరియు ఆదిలాబాద్ లో 20 మంది బాలురు మరియు 20 మంది బాలికలు చొప్పున 2025-26 సంవత్సరానికి గాను నాల్గవ తరగతిలో ప్రవేశానికి ఎంపిక కొరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము, కామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపిక కార్యక్రమాన్ని ఇందిరాగాంధీ స్టేడియంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో తొమ్మిది రకాల క్రీడ పోటీలు నిర్వహించి ఉత్తమమైనటువంటి పదిమంది బాలురు పదిమంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలలో ఒకటి మరియు రెండవ జూలై రోజున అకీంపేట్ స్కూల్, హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తారని తెలిపినారు. రాష్ట్ర స్థాయిలో కూడా మన జిల్లా బాలురు బాలికలు ఉత్తమ ప్రతిభ చూపించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఇందులో భాగంగా ఇందిరా గాంధీ స్టేడియంలో మొక్కలు నాటినారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కామారెడ్డి, తాసిల్దార్ కామారెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ హీరలాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు జవాబుదారీగా పని చేయాలి

**-ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ చూపాలి**

**-151 దరఖాస్తుల స్వీకరణ**

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 23.అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో లో ప్రజల నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ విక్టర్ ,లోకల్ బాడీ కలెక్టర్ చందర్ డిఆర్డిఓ పి.సురేందర్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని, ప్రజావాణిలో మొత్తం 151 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా,సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతా రక్తదాన శిబిరాలు

**.-50 వేల యూనిట్ల రక్త సేకరణమే లక్ష్యం**
**-తలసేమియా చిన్నారుల కోసం.**
**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**



కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 23.ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జూలై 6 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 12వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఐవిఎఫ్ జాతీయ అడ్వైజరీ బోర్డు మెంబర్ గంజి రాజమౌళి గుప్తా ల సూచనల మేరకు 29 రాష్ట్రాలలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా తెలంగాణలో కూడా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని దానిలో భాగంగానే మేడ్చల్ అధ్యక్షులు సంబు పాండయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజనీకాంత్ ల సహకారంతో హైదరాబాద్ లోని రామంతాపూర్, వనస్థలిపురంలో బుధవారం నాడు,నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సేవాదళ్ అధ్యక్షుడు ముస్తాల సాయికృష్ణ ల ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాల ఏర్పాటు చేయడం జరిగిందని దేశవ్యాప్తంగా 50 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు రక్తదానానికి ముందుకు వస్తున్న రక్తదాతలకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కానిస్టేబుల్ సస్పెండ్

**-పోలీస్ విధులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవు**

**-సస్పెండ్ ఉత్తర్వులు జారీచేసిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 23. పెద్దకొడప్గల్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న సమయములో కె.రవికుమార్, కానిస్టేబుల్ బస్ వారంట్లను ఏఎస్ఐ సంతకాలను ఫోర్జరీ చేసి వాడుకోవడం మరియు వాటిని దుర్వినియోగం చేయడం, విధులకు గైర్హాజరు అయ్యి పై అధికారులకు ఎస్సై, సంతకాలను ఫోర్జరీ చేసి తప్పుడు నివేదికలు పంపిచడం, వంటి ఆరోపణలపై బాన్సువాడ డిఎస్పీ నివేదికను పరిశీలించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తీవ్రంగా పరిగణించి ప్రస్తుతం దేవునిపల్లి పోలీసు స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న కె. రవికుమార్, కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఎవరైనా బాధ్యతారాహిత్య ప్రవర్తన లేదా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై శాఖపరమైన చర్యలు తప్పవు అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలియజేయడం జరిగింది.



# భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతుల సమావేశం

**నాగిరెడ్డిపేట్,జూన్23(ప్రజాజ్యోతి):నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రామాలయంలో సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ నాగిరెడ్డిపేట ఆధ్వర్యంలో రైతుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు కంతా రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా విద్యుత్ సమస్యలు,నకిలీ విత్తనాలు మరియు ఎరువుల కొరత పై ఈ సమావేశంలో చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడి విట్టల్ రెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షులు విట్టల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు,కార్యదర్శి మరియు వివిధ గ్రామాల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.**

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 23.వారోత్సవాలు కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డిలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో భాగంగా షి టీమ్స్ సభ్యులు డబ్ల్యు పిసి. సౌజన్య, పి సి ఎస్.భూమయ్య, భాను, పాల్గొని షి టీమ్స్ గురించి వివరించారు.షీ టీం. నెంబర్ 8712686094 సైబర్ నేరాలు పట్ల జాగ్రత్త అవగాహన పిసి ప్రవీణ్ అవగాహన కల్పించారురోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దని మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు బాల్య వివాహాలు మరియు చిన్న పిల్లలపై జరిగే నేరాలపట్ల బరోసా టీం అవగాహన కల్పించారు.1098 కాల్ చేయాలని మొదలగు అంశాలపై అత్యవసర సమయంలో డయల్ 100సైబర్ నేరాలు నియంత్రణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఉపయోగం మానవ అక్రమ రవాణా సోషల్ మీడియాలో జరుగు నేరాల పట్ల పిసి.పి.రాజేందర్ వివరించారు సామాజిక అంశములపైన ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల హెచ్ ఓ డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు పోలీస్ కళాబృందం హెచ్ సి ఎస్ రామంచ తిరుపతి. శేషారావు పాల్గొని పాటల, మాటల ద్వారా వారికి అర్థమయ్యే విధంగా వివరించి కార్యక్రమం విజయవంతం చేయడమైనది.





# శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

బీబీపేట మండల్ ప్రజా జ్యోతి జూన్ 23370 ఆర్టికల్ రద్దు ద్వారా ఆయన బలిదానానికి న్యాయం జరిగిందిఒక దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే జండా ఉండాలన్నదే ఆయన ఆశయంబిబిపేట మండల కేంద్రంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా బీబీపేట్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు అల్లం ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ మహనీయుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల దేవరాజు, పిడుగు శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు పోసు శివ కుమార్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మహేందర్,బీజేపీ బీబీపేట గ్రామ అధ్యక్షులు సూర్ సురేష్,బూరెగారి స్వామి, భరద్వాజ్, రాము,రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖర్జీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 23.పాల్వంచ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు పోసు అనిల్ ఆధ్వర్యంలో శ్రీ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆయనకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోసు అనిల్, మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ (బిజెపి)కి మూలపురుషుడిగా పరిగణించబడతారు, హిందూ జాతీయవాద రాజకీయాలకు మార్గదర్శకుడు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ హిందూ జాతీయవాద భావజాలానికి కట్టుబడి ఉన్నారు. ఆయన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిచ్చారు. భారతదేశ సమైక్యతకు, జాతీయ సమగ్రతకు ఎంతో ప్రాముఖ్యతనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తోట బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ చారి, మరియు సామగంజి నరేష్, మండల ఓబీసీ మోర్చా నారాయణ, బీజేవైఎం అధ్యక్షులు సత్యం రాజేందర్, సంతోష్ రెడ్డి, బాల నర్సు ,రాహుల్ ,వెంకటి, దుర్గయ్య, పరిషయ్య, కిష్టయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ నియోజకవర్గంలోని 107 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు రూ 35,41,00,0 ల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిరాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ఈకార్యక్రమంలో బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, నాయకులు అబ్దుల్ ఖాలేక్, జంగం గంగాధర్, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఎజాస్, పిట్ల శ్రీధర్, యండి. దావూద్, నార్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ మోడల్ హౌస్ పరిశీలన

నాగిరెడ్డిపేట్,జూన్23(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను సోమవారం హౌసింగ్ డీఈ సుభాష్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా డీఈ సుభాష్ మాట్లాడుతూ పిల్లర్ రూఫ్ పద్ధతిలో ఇందిరమ్మ నమూనా ఇంటిని నిర్మాణం చేపడుతున్నామని,ఇందిరమ్మ ఇంటి పై కప్పును బెంగళూర్ పెంకులతో పేర్చి దానిపైన స్లాబ్ వేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ విధానం వల్ల ఇల్లు ఎండాకాలంలో ఎప్పుడు చల్లగా ఉంటుందన్నారు.ఈ విధానాన్నిఇందిరమ్మ లబ్ధిదారులు అందరూ అవలంబించాలని సూచించారు. వారి వెంట ఎంపీడీవో ప్రభాకర్ చారి ఉన్నారు.

# మొగల్ పాలకులపై పోరాడిన వీరనారి దుర్గావతి

(జూన్ 24 దుర్గావతి వర్ధంతి)

**గుమ్మడి లక్ష్మీనరాయణ సామాజిక రచయిత**





రామారెడ్డి జూన్ 23 (ప్రజా జ్యోతి) తొలి స్వాతంత్ర్య సంగ్రామం నుండి అదివాసీలు పోరాడుతున్నారు. అందులో అదివాసీలకు చెందిన వీరవనితలు పాల్గొనడం విశేషం. మధ్య ప్రదేశ్ లోని జబల్పూర్ లోని మదన్ మహల్ కొండల మీద మొగల్ రాజ్య స్థాపకుడు అక్బర్ పాదుషా సామ్రాజ్య కాంక్షకీ ఒక వీరనారి రాణి దుర్గావతి నేల కొరిగింది. మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ వనవాసీ గోండు తెగకు చెందిన బుందేల్ ఖండ్ సంస్థానాధీశుడైన చందవేల్ కు 1524, అక్టోబర్ 5న ఆమె జన్మించింది. దుర్గావతి భర్త దళపత్ సింహ్ జబల్పూర్, బుందేల్ ఖండ్లను గోండుల స్వతంత్ర రాజ్యంగా ఏర్పాటు చేసి పాలించాడు. దుర్గావతి యుద్ధ విద్యలో మంచి నేర్పరి. తన తండ్రి చందవేల్, భర్త దళపత్ సింహ్ రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని రాజ్యపాలన కొనసాగించింది. గోండులు స్వతంత్ర రాజ్యంగా ఉండటం సహించలేని మొగల్ చక్రవర్తి అక్బర్ తన సేనాధిపతి ఆసిఫ్ ఖాన్ చేత కుట్రపన్ని దళపతి సింహను కాల్చి చంపడంతో రాణి దుర్గావతి మదన్ మహల్ కొండలనే కేంద్రంగా యుద్ధ రంగంలో దిగి ప్రత్యక్ష పోరాటానికి పూనుకుంది.

**అవమానకరమని భావించి..!**

చిన్నతనం నుండే పౌరాణిక చారిత్రక గాథల్ని వింటూ తన్మయత్వం పొందిన దుర్గావతి అస్త్ర శస్త్ర విద్యలలోనూ ఆరి తేరింది. బుందేల్ ఖండ్ ను గోండుల స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్న భర్త వారసత్వమును పుణికి పుచ్చుకొని ప్రజల్ని సుఖశాంతులతో వర్ధిల్లేలా పాలించింది. ఢిల్లీ పాదుషా అయిన అక్బర్ గోండులు స్వతంత్ర రాజ్యంగా ఉండటం సహించలేక దుర్గావతిని తనకు సామంతరాలుగా ఉండమని ఆసీఫ్ ఖాన్ ను ఆజ్ఞాపిస్తాడు. అతడు గోండు రాజ్యం మీదకు దండెత్తే ప్రయత్నం చేస్తాడు. ఆది నుండి స్వతంత్ర రాజ్యంగా విలసిల్లిన గోండు రాజ్యం ఒక తురక భూపతికి సామంతరాజ్యంగా మారడం అవమానకరమని, వనవాసుల ఉనికికి భంగకరమని భావించిన దుర్గావతి తన తండ్రి వలే రాజ్యపాలన కొనసాగించి 'దుర్గావతి అబల కాదు సబల' అని నిరూపిస్తానని మొఘల్ సైన్యానికి సవాల్ విసిరింది. దుర్గావతి తన గోండు సైన్యంతో మగ వేషంలో యుద్ధానికి దిగింది. గోండు సైనికులు, మంత్రులు, ప్రజలు మహారాణి యుద్ధంలో ప్రదర్శించిన శౌర్యానికి హర్ష ధ్వానాలు ప్రకటించారు. ఇలాగైతే జయం దుర్లభమన్న భావనతో అసిఫ్ ఖాన్ మరింత సైన్యంతో గోండుల కోటను ముట్టడించే వ్యూహ ప్రతి వ్యూహాలు అతనికి ఫలించలేదు.

**వారసుడు నేలకొరిగినా..!**

అక్బర్ చక్రవర్తి సామ్రాజ్య కాంక్షో, గోండు వీరుల స్వాతంత్ర్యేచ్ఛో తేలడం లేదు. హోరా హోరీగా జరుగుతున్న యుద్ధంలో దుర్గావతి వారసుడు సైతం ప్రవేశించి మొగలాయి సైనికుల్ని ఎత్తిన కత్తి దించకుండా వధించడం మొదలు పెట్టాడు. ఆ బాల వీరాభిమన్యుడిని బాలుడని కనికరించి వదలిపెడితే సైన్యం అపారంగా నష్టపోతుందని మొఘల్ సైనికులు బాలుని పై దొంగచాటు దెబ్బ తీయడంతో అతడు అమరుడయ్యాడు. ఆ దుర్వార్తకు సైతం తలొగ్గక "శత్రువున్ని వధించి, విజయం సాధించి, మన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవడమే మన లక్ష్యం" అని దుర్గావతి నినదించింది. గోండు వంశాంకురం నేలవాలినా యుద్ధాన్ని కొనసాగించమని ఆజ్ఞాపించిన దుర్గావతిని మెచ్చుకున్నాడు అసిఫ్ ఖాన్ దుర్గావతి ద్విగుణీకృతోత్సాహంతోనూ, యుద్ధరంగంలో గోండులు బలహీనమైనా... మహా పరాక్రమాన్ని ప్రదర్శిస్తున్నారు. అప్పటికీ నీరసించి, గాయాల పాలైన దుర్గావతి తలకి బాణం తగిలింది. ఐనా పోరాటాన్ని వీడలేదు. అంతిమంగా మొగలాయి సైనికులందరూ మూకుమ్మడిగా ఆమె పైకి విరుచుకు పడటంతో రణరంగం నుండి నిష్క్రమించక తప్పని పరిస్థితి ఏర్పడింది. మొగల్ సైన్యం చేతిలో పరాభవం చూడలేక ఖడ్గానికి మొక్కిన వీర వనిత అదే ఖడ్గంతో తనని తాను పొడుచుకుని, యుద్ధ భూమిలోనే ప్రాణాల్ని విడిచింది. అది 1564 జూన్ 24 రోజున గోండు సైనికులు ఆ వీర నారీమణి దుర్గావతిని ఆమె పుత్రుని శిబిరం వద్ద ఖననం చేశారు.

**గోండు రాజ్య సుపరిపాలన కోసం..!**

మొగల్ సామ్రాజ్యాధిపతి అక్బర్ ను ఎదుర్కొని వీర మరణం పొందిన భారతీయ ధీరవనిత రాణి దుర్గావతి. ఆమె ఆదిమ జాతికి చెందిన సమర యోధురాలు కావడమేనేమో– భారతీయ వీరవనితల్లో ఆమెను, ఆమె పోరాట చరిత్రను పాలకులు విస్మరించడం గర్హనీయం!

## ఆయిల్ పామ్ సాగుతో మరింత ఆదాయం

**మండల వ్యవసాయ అధికారి భాను శ్రీ**

**ఏ ఈ ఓ రాకేష్**



రామారెడ్డి జూన్ 23(ప్రజా జ్యోతి)ఉద్యాన శాఖ మరియు హిందుస్థాన్ యునిలివర్ కంపెనీ అందిస్తున్నటువంటి ఆయిల్ పామ్ పంట సాగుతో రైతుల ఆదాయం మరింత పెరుగుతుంది. రైతులు వరి, మొక్క జొన్న, పత్తి పంటల్లో స్వల్ప కాలికంగా ఆదాయాన్ని పొందుతున్నప్పటికీ దీర్ఘకాలికంగా రైతు ఆదాయం పెరగాలంటే తప్పనిసరిగా ఆయిల్ ఫామ్ సాగుతోనే సాధ్యం ప్రభుత్వం డ్రిప్ కు మరియు మొక్కలకు అధిక మొత్తంలో రాయితీలను ఇవ్వడం వలన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టాగలరు. ఆయిల్ పామ్ పంట సాగు చేయడం వలననాటిన మూడు  సంవత్సరాల తరువాత నుండి 35 సంవత్సరాల వరకు నిరంతరాదాయం  ప్రతి నెల కి పొందవచ్చు. పంట సాగుకు ప్రభుత్వ రాయితీలు అనగా పంట సాగుకు కావాల్సిన డ్రిఫ్ ఎకరాకి ఎస్సీ, ఎస్టీ వాళ్ళకి 100% సబ్సిడీ. బీసీ, ఓసి వాళ్ళకి 90 % సబ్సిడీ అందించడం జరుగుతుంది. అలానే పంట సాగుకు ఒక ఆయిల్ పామ్ మొక్క కేవలం 20 రూపాయలకు మాత్రమే సబ్సిడీ తో పొందవచ్చు.ఏ పంటకి లేని విధంగా ఈ పంటలో మనం ఎకరానికి 4200 రూపాయలు ప్రతీ సంవత్సరం ఉద్యాన శాఖ అంతర పంటల సాగుకు అందిస్తుంది. పంట ఫలసాయం మధ్య దళారీలు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కంపెనీ వారిచే నేరుగా  కొనుగోలు చేసిన తర్వాత  10  రోజుల్లో పేమెంట్ రైతుల ఖాతాలో నేరుగా జమ చేయబడుతుందని అంతర పంటల ద్వారా ఆదాయం (వరి తప్పించి ఏ పంట అయినా అంతర పంటగా వేసుకోవచ్చు) పొందవచ్చు. ఈ అవకాశాలి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.